# శ్రీశైల హుండీ ఆదాయం రూ.4 కోట్లు



**టీ మీడియా, సెప్టెంబర్ 26,కర్నూలు బ్యూరో :** శ్రీశైలంలో గురువారం జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,00,65,375 నగదు రాబడిగా లభించిందని ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు. ఇందులో ఆలయ హుండీల ద్వారా రూ.3,86,82,321లు, అన్నప్రసాద వితరణ హుండీ రూ.13,83,054, మొత్తం 4,00,65,375 ఆదాయం సమకూరిందన్నారు. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో అంటే ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 25వరకు సమర్పించడం జరిగిందన్నారు.అదేవిధంగా అన్నదానం హుండీ రాబడి మార్చి 12వ తేదీ నుంచి సెప్టెంబరు 25వ తేదీ వరకు వచ్చిందని వివరించారు. వీటితో పాటు 488 యుఎస్ఏ డాలర్లు, 12 %-% కువైట్స్ దినార్స్, 6000-ఉగాండా షిలింగ్స్. 30 %-% యుకే పౌండ్సు, 60 సింగపూర్ డాలర్లు, 20 హంకాంగ్ డాలర్లు 10 ఈరోస్, 20 %-% మలేషియా రింగిట్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఉండిని లెక్కింపు చేపట్టడం జరిగిందని ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఆర్. రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# టైలరింగ్ మరియు బ్యూటిషన్ శిక్షణ

**-ప్రారంభించిన శాసనసభ్యులు చింతకుంట**



**టీ మీడియా సెప్టెంబర్ 26 సుల్తానాబాద్ :**విద్యార్థులు చదువుతోపాటు తరగతుల్లో శిక్షణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.సుల్తానాబాద్ మండలం, భూపతిపూర్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు దుర్గబాయి మహిళ శిశు వికాస కేంద్రం, ఎల్. ఎం.డి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన %ూూ+% టైలరింగ్ %ద% బ్యూటిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని శిక్షణ తరగతులలో నైపుణ్యం పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు టైలరింగ్ %ద% బ్యూటిషన్ సంబందించిన సమగ్రిని విద్యార్థులకు దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్ర సంస్థ యాజమాన్యంతో, తెలంగాణ ఉమెన్స్ కో- ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి. బండ్రు శోభారాణి గార్లతో కలిసి పంపిణి చేసి అనంతరం శిక్షణ తరగతులను ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు .తదుపరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్నిప్రారంభించారు.అనంతరం పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్యా తరగతులల్లో శిక్షణ తీసుకొని విద్యార్థుల స్వతగా నిలబడాలని అన్నారు. 2011-12 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఇంకా అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే తపనతో ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. టీచర్స్ అడిగిన విధంగా విద్యాలయన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బాలికలకు చదువుతోపాటు అన్ని రకాల నైపుణ్యాలను అందించడం కోసం నిర్వహిస్తున్న ఇటువంటి శిక్షణ తరగతులను విద్యార్థులను ఉపయోగించుకొని భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని గౌరవ ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ మేనేజర్ విజయ శ్రీ , డిస్ట్రిక్ట్ మేనేజర్ జయశ్రీ , గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ కవిత , పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం .స్వప్న , విద్యార్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయా డెయిరీ నెయ్యినే ఉపయోగించాలి

- ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల నిర్ణయం
- ఆలయ ప్రసాదాల్లో వాడేందుకు ఆదేశాలు
- బ్లాక్ లిస్టులోకి చేరిన ఏఆర్







**టి మీడియా, సెప్టెంబర్ 26,హైదరాబాద్ :** తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వివాదంతో అన్ని ఆలయాలను ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు అప్రమత్తం చేశాయి. ఇప్పటికే సరుకుల నాణ్యతపై కొందరు ఈఓలు ఫుడ్ ఇన్స్పెక్టర్ల ద్వారా తనిఖీలు చేయించి చర్లపల్లి లేబ్‌కు పంపించారు. సహకార రంగంలో ఉన్న డెయిరీల తయారు చేస్తున్న నెయ్యిని మాత్రమే వినియోగించాలని దేవస్థానం అధికారులకు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఆదేశించారు.విజయ డెయిరీ నెయ్యి వినియోగించా. రెండు రాష్ట్రాల్లో సహకార సంఘ రంగంలో ఉన్న విజయా డెయిరీ నెయ్యిని వినయోగించాలని ప్రభుత్వాలు ఆదేశించాయి. ప్రైవేటు రంగంలో ఉన్న డెయిరీ నెయ్యిని వినియోగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించాయి. టెండర్లు నిర్వహించొద్దని సూచించాయి. దీంతో విజయ డెయిరీకి మహర్దశ పట్టిందని చెప్పొచ్చు.

### బ్లాక్ లిస్టులో ఏఆర్ నెయ్యి

తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ డెయిరీని ఏపీ ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెట్టింది. అయితే బ్లాక్ లిస్టులో ఉన్న ఏపీ డెయిరీ నెయ్యిని ఎట్టి పరిస్థితుల్లో వినియోగించొద్దని ఆలయ అధికారులకు ప్రభుత్వాలు హెచ్చరించాయి.

### ఏపీలో ఆలయాల జాబితా..

కనకదుర్గ అమ్మవారి ఆలయం (విజయవాడ), వేంకటేశ్వర ఆలయం (ద్వారకతిరుమల), సత్యనారాయణ స్వామి ఆలయం (అన్నవరం), సూర్యానారాయణ స్వామి దేవాలయం (అరసవల్లి), పంచరామ దేవాలయాలు (అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షరామం), సీతారామాలయం (రామతీర్థాలు) , కూర్మనాథస్వామి ఆలయం (శ్రీకూర్మం), శ్రీముఖలింగేశ్వర ఆలయం (శ్రీముఖలింగం) , సీతారామా ఆలయం (ఒంటిమిట్ట), రాఘవేంద్ర స్వామి ఆలయం (మంత్రాలయం) .. ఇట్లా ఏపీలోని ప్రముఖ ఆలయాలన్నిటికీ విజయా డెయిరీ నెయ్యినే వాడనున్నారు.

### తెలంగాణలో ఆలయాల జాబితా

తెలంగాణలో 12 దేవాలయాలకు ఏటా కోటి రూపాయాల ఆదాయం లభిస్తోంది. 20 దేవాలయాలు 50 లక్షలు.. మరో 325 దేవాలయాలు 24 లక్షల వరకు ఆదాయం పొందుతున్నాయి. తెలంగాణలో లక్ష్మీ నరసింహా ఆలయం (యాదగిరి గుట్ట), శ్రీ సీతారామా ఆలయం (భద్రాచలం), రాజేశ్వరా స్వామి దేవస్థానం (వేములవాడ), సరస్వతీ అమ్మావారి ఆలయం (బాసర), భద్రకాళీ ఆలయం (హనుమకొండ), పెద్దమ్మగుడి ఆలయం (బంజరాహిల్స్)తోపాటు హైదరాబాద్‌లో పలు దేవాలయాలు ఈ జాబితాలో ఉన్నాయి.

### విజయా కి మంచి రోజులు

తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి నేపథ్యంలో విజయా డెయిరీని ఆదుకోవడానికి ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ముందుకొచ్చాయి. విజయా డెయిరీ నెయ్యి వినియోగించాలని రెండు ప్రభుత్వాలు ఆదేశించాయి. ఇప్పటికే నష్టాల్లో నడుస్తున్న ఈ డెయిరీకి ఆర్థిక పరిపుష్టి కలుగుతుందనడంతో సందేహం లేదు. ఈ నేపథ్యంలో విజయా డెయిరీ యాజమాన్యం కూడా నాణ్యత లోపం లేకుండా నెయ్యి సరఫరా చేయగలిస్తే లాభాలు బాటలోకి వెళ్లడం ఖాయం. ఇన్నాళ్లకు విజయా డెయిరీకి మంచి రోజులు వచ్చినట్లయింది.

# రైతాంగ పోరాట యోధురాలు ఐలమ్మ



**టీ మీడియా సెప్టెంబర్ 26 చిన్నంబావి:**చిన్నంబావి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ, జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, చాకలి ఐలమ్మ, చేసిన పోరాటం ప్రతి ఆడ బిడ్డకు స్ఫూర్తి అని అన్నారు. ఆమె పోరాటాన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం మహిళా యూనివర్సిటీ కి ఐలమ్మ, పేరు పెట్టడం హర్షించదగ్గ విషయమని, జనగామ జిల్లాకు కూడా ఐలమ్మ, పేరు పెట్టారని అన్నారు. ఆంధ్ర మహాసభలో పిడికిలి బిగించి రణ నినాదం మోగించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ,అని అన్నారు. ఆమె పోరాటాలను గుర్తించిన ప్రజా ప్రభుత్వం చాకలి ఐలమ్మ, జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు.

# ఈ కేవైసీ నమోదు చేసుకోవాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**



**టీ మీడియా, సెప్టెంబర్ 26, మహానంది:**రైతులందరూ తప్పకుండా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం బొల్లవరం గ్రామంలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అనంతరం రైతులు వేసిన పంటలను, వ్యవసాయ శాఖ సిబ్బంది సక్రమంగా పంట నమోదు చేశారా లేదా అనే విషయంపై, పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈ కేవైసీ చేయించుకోవాలని, ఈకేవైసీ చేయించుకోకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే అవకాశం లేదన్నారు. ఈ కేవైసీ కి సమయం తక్కువగా ఉన్నందున , మండలంలో ఈ కేవైసీ చేయని రైతులు ఉంటే, వెంటనే సంబంధిత రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, రైతులు ఎరువులు వేసుకోవాలని, తద్వారా వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకోవాలని తెలిపారు. రైతులు సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు వాడి, నేలలో సూక్ష్మ పోషకాలు స్థాయిని పెంచుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి , ఏఈఓ వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు

**-నీలం మధు ముదిరాజ్**



**టీ మీడియా, సెప్టెంబర్ 26 ,పటాన్చెరువు:** మండలం చిట్కుల్ గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రజక లతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలోప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో కోటి మహిళా యూనివర్సిటీ కిచాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి గుర్తింపునిచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు చాకలి వెంకటేష్, విష్ణువర్ధన్ రెడ్డి,వెంకటేశ్, మురళీ, రాజ్ కుమార్,ఆంజనేయులు,నారాయణ రెడ్డి, సత్తయ్య, చాకలి కృష్ణ, బాబు,నర్సింలు,యాదయ్య, కిషోర్, గోపాల్, రజక సంఘం సభ్యులు,తదితరులు, పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యాలయంలో జయంతి వేడుకలు



**టీ మీడియా, సెప్టెంబర్ 26, గోదావరిఖని ప్రతినిధి:** రామగుండం కార్పొరేషన్ పరిధి ప్రధాన చౌరస్తా వద్ద టిఆర్ఎస్ కార్యాలయంలో ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి రవీందర్ ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి రవీందర్, రజక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పాలడుగుల కనకరాజు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో భాగస్వామ్య వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలనకై మొట్టమొదటిసారిగా ప్రాణాలకు తెగించి పోరాటం చేసినటువంటి వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మన నిధులు, నియామకాలను, నీళ్లను, దోచుకు పోవుడే కాకుండా చాకలి ఐలమ్మ చరిత్రను కూడా కనుమరుగు చేశారని అన్నారు. కనీసం చరిత్రను పాఠ్యాంశంలో కూడా చేర్చలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చాకలి ఐలమ్మ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి తెలంగాణలో కనుమరుగైనటువంటి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలియపరిచారని అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా జీవో జారీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వమే కార్యక్రమాన్ని నిర్వహించేలా చేసినటువంటి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాబోయే కాలంలో తెలంగాణ వీరవనిత,ఈ కార్యక్రమంలో నూతి తిరుపతి, టిఆర్ఎస్ నాయకులు వేణు, శ్రావణ్, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికై చలో హైదరాబాద్

**-ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది**



**టీ మీడియా, సెప్టెంబర్ 26, వనపర్తి బ్యూరో :** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి శుక్రవారం విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని చలో హైదరాబాద్ మహాగర్జనకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 8,245 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేసి,పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని,అద్దే భావనాల్లో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపి, శిథిలావస్థలో ఉన్న పాఠశాలల మరమ్మతులు చేయించాలని డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులను భర్తీ చేసి, రాష్ట్రంలో నూతన విద్యావిధానం 2020 అమలు ఆపి, ఇంటర్మీడియట్ రద్దు ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్,భరత్, నిలోత్పల్,మౌనిక, పుష్ప,కాశిం తదితరులు ఉన్నారు.

# ఐలమ్మ జయంతి వేడుకలు



**టీ మీడియా ,సెప్టెంబర్ 26,ఎండపల్లి :**మండల కేంద్రంలో గ్రామ శాఖ రజక సంఘం అధ్యక్షులు నస్పూరి మల్లేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలవేసిజయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా మల్లేష్ మాట్లాడుతూ.తొలి భూ పోరాటానికి నాంది పలికినవీరమాత తెలంగాణ తెగువకు చిరునామాగా నిలిచిన వీర వనిత మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజనఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు.కార్యక్రమంలొ గౌరవ అధ్యక్షులు కాల్వ రమేష్ ఉపాధ్యక్షులు కాల్వ శంకరయ్య, కార్యదర్శి వర్ధవెల్లి తిరుపతి, కోశాధికారి కలకోట పోచయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపన్యాస విజేతలకు బహుమతులు ప్రధానం




**టీ మీడియా, సెప్టెంబర్ 26, గోదావరిఖని ప్రతినిధి:** స్వామి వివేకానంద సందేశం అమెరికాలోని చికాగో లో ఉపన్యాసం 13 సంవత్సరాల వేడుకల్లో భాగంగా ఆర్ఎఫ్ సీఎల్ లోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వామి వివేకానంద సందేశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రవికాంత్ తెలిపారు. నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ ఆక్టివిటీస్, నేషనల్ యూత్ ప్రాజెక్టు, సంకల్ప ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అదేవిధంగా నిఫా ఫౌండేషన్ దినోత్సవం సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఫెస్టివల్ ను పురస్కరించుకొని విద్యార్థులు పలు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోదావరిఖని బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది బల్మూరి అమరేందర్ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి స్వామి వివేకానందున్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన బాటలో నడవాలని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నమస్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు పలు నృత్యాలతో అలరించారు. కార్యక్రమానికి విచ్చేసిన అమరేందర్, ఎన్ వైపీ రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు, తెలుగు ఉపాధ్యాయులు ఉత్యం సంతోష్ లు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు, సైబర్ మోసాలపై అవగాహన



**టీ మీడియా, సెప్టెంబర్ 26, పెద్ద దోర్నాల :**పెద్ద దోర్నాల మండలం లోనినల్లగుంట్ల గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఎస్సై. మహేష్ ఆధ్వర్యంలో. బాల్య వివాహలు, సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం ఆయన మాట్లాడుతూ..కిశోర బాలికలకు, మరియు బాలురకు,కౌమార దశలోని విద్యార్థినిలకు, గుడ్ టచ్,బ్యాడ్ టచ్,గురించి క్షుణ్ణంగా వివరించిన పెద్ద దోర్నాల సబ్ ఇన్స్పెక్టర్ వి,మహేష్. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించి. ఉన్నత స్థాయి కి వెళ్లాలని తెలిపారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు వీటి గురించి క్లుప్తంగా సూచనలు ఇవ్వాలని ఆయన వారికి తెలియజేశారు. ముఖ్యంగాబాలికలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఏ విషయం నిర్మొహమటంగా మీ తల్లిదండ్రులతో మరియు పాఠశాలలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, మీకు నమ్మకస్తులైన పెద్దల దృష్టికి తీసుకొని వెళ్లాలని తెలియజేయాలని పలుసూచనలను సలహాలను,ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ వి.మహేష్, పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార మాసోత్సవాలు



**టీ మీడియా, సెప్టెంబర్ 26 ,పెద్దదోర్నాల:** పెద్ద దోర్నాల మండలంలోని నల్లగుంట్ల బోడు అంగన్వాడి కేంద్రంలో.సెంటర్ ఫర్ వరల్డ్ సోలిడారిటీ (సీడబ్ల్యూఎస్) సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు దోర్నాల మండలం, నల్లగుంట్ల పంచాయితీ, నల్లగుంట్ల బోడు అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యం. పద్మావతి సిడిపిఓ . హాజరయ్యారు ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు పాల్గొన్నారు. సీడీపీఓ యం .పద్మావతి . మాట్లాడుతూ. గిరిజన మహిళల్లో పోషకాహార లోపం కనిపిస్తుంది కావున గర్భిణీగా ఉన్నప్పటి నుంచే పోషక విలువలు ఉన్నటువంటి ఆహారం తీసుకోవాలని తినే ఆహారం లో ఆకుకూరలు కూరగాయలు తీగబారు .కూరగాయలు క్యారెట్. బీట్రూట్. దుంపలు ముఖ్యంగా అత్యధికమైన పోషకాలు ఉన్నటువంటి మునగ ఆకు. మునక్కాయ. మంచి ఆరోగ్యాన్ని కలగజేస్తుంది కావున తక్కువ ఖర్చుతో అధిక పోషకాలు ఉన్నటువంటి ఆహారాన్ని తీసుకోవాలని ప్రతీ ఇంటిదగ్గర పెరటి తోటలు పెంచుకోవాలని పెరటి తోటల్లో మునగ. బొప్పాయి. పెంచుకోవాలని సూచించడం జరిగింది, చిరుధాన్యాలలో అధిక పోషకాలు ఉంటాయి కావున మంచి ఆరోగ్యం లభిస్తుంది అటువంటి రాగి. సంగటి రాగి జావా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో ముఖ్యంగా మన చెంచు గిరిజనులకు బాల సంజీవిని కిట్స్ ప్లస్ అందజేస్తుంది కావున వినియోగించుకోవాలని కుటుంబంలోని అందరికీ పంచకుండా గర్భిణీ స్త్రీ మాత్రమే తీసుకోవాలని తద్వారా మంచి పౌష్టిక ఆహారం లభిస్తుందని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూఎస్ సంస్థ ఆధ్వర్యం లో గిరిజన గర్భిణీ మహిళలకు శ్రీమంతంచేసి ఆశీర్వదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూఎస్ సంస్థ కమ్యూనిటీ మొబలైజర్ కె. బాలరాజు, పుష్పలత, అంగన్వాడి వర్కర్స్ వై .సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం




**టీ మీడియా సెప్టెంబర్ 26 పెద్ద దోర్నాల:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతదేశ ప్రధానమంత్రి పిలుపుమేరకు ప్రతి ప్రభుత్వ కళాశాలలో జాతీయ సేవా పథకము ద్వారా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని ఈనెల 17వ తేదీ నుండి నవంబర్ 2 వ తేదీ వరకు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి మొక్కలు నాటడం, పచ్చదనం పరిశుభ్రతకు సేవ చేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. ఈ మేరకు కళాశాల ఆవరణంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. సావిత్రి . పిలుపుమేరకు విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు మొక్కలు నాటారు. మరియు పరిసరాలను పరిశుభ్రంగా చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.విజయబాబు, ఎన్. జయసింహ, ఎస్కే. అక్రమ్, జి రమేష్ మరియు అతిది అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# బిజెపి సభ్యత్వం కార్యక్రమం



**టీ మీడియా, సెప్టెంబర్ 26, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలోని 24వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి గజరాజుల తిరుమలేష్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమం ఆన్లైన్ ద్వారా పెద్ద ఎత్తున నమోదు చేసుకోవడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణం ఉపాధ్యక్షులు రాఘవేందర్ సాగర్, యువ మోర్చా నాయకులు వంశీకృష్ణ, పులిపాటి అంజి, నరసింహ,రామకృష్ణ హనుమంతు,మన్నెమ్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువజనోత్సవాలు

**-హాజరైన చిన్నారెడ్డి**



**టీ మీడియా, సెప్టెంబర్ 26, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలోని యువతను విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోని 15 నుండి 29 సంవత్సరాల వయసు కలిగిన యువతకు సాంస్కృతిక, జానపద నృత్యం, జానపద గీతాపన, వ్యాస రచన, చిత్రలేఖనం, ఉపన్యాస, కవిత్వం వంటి రంగాల్లో పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ స్థానంలో వచ్చిన కళాకారులకు బహుమతులు ఇవ్వడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలలో సైతం రాణించాలని సూచించారు. జిల్లాలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఇప్పుడు ఉన్న ఇండోర్ స్టేడియాన్ని రెనోవేశన్ చేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకొనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కళల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ కార్యక్రమాలను తిలకించారు.జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి,జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారం, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, పి.ఈ.టి. సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి రాజేంద్ర ప్రసాద్, జిల్లా సీనియర్ కళాకారుడు డప్పు స్వామి విద్యార్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధికారికి సన్మానం



**టీ మీడియా,సెప్టెంబర్ 26,గోదావరిఖని :**రామగుండం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులను నిర్వర్తిస్తూ, మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన గడ్డం చంద్రయ్య కు,ప్రవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కేవిఎస్ నందు,రామగుండం కార్పొరేషన్ మండల అధ్యక్షులు కన్నూరి లక్ష్మణరావు,కార్యదర్శి నారాయణరావు, గురువారం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర

**-ప్రభుత్వమే కొనుగోలు చేయాల**
**-సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో ,ధర్నా**



**టీ మీడియా, సెప్టెంబర్ 26, అన్నమయ్య జిల్లా:** కోడూరు నియోజకవర్గంలో బొప్పాయి రైతులు వేలాదిమంది సాగు చేస్తున్నారని, సేటులో, మధ్య దళారి వ్యాపారస్తులు, సిండికేట్ఐ కేజీ ?16 రూపాయల నుండి పది రూపాయలకు తగ్గించినందుకు, సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆధ్వర్యంలో, చిట్వేలు ,కోడూరు బొప్పాయి రైతులు గురువారం రైల్వే కోడూరు టోల్గేట్ గాంధీ విగ్రహం వద్ద, ఉదయం ధర్నా నిర్వహించి, గంటపాటు రాస్తారోకో నిర్వహించారు. వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఏపీవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ళ మణి, మాట్లాడుతూ, ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకొని, ప్రైవేటు, మండేలను, దళారులను రద్దు చేయాలన్నారు.మార్కె పేడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కనీస ధర కేజీ 25 రూపాయలు తో కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో పీలేరులో కేజీ 25 రూపాయలు, అనంతపురంలో 25 రూపాయలు తో కొనుగోలు చేస్తున్నారన్నారు. సూట్ పేరుతో, రైతులను మోసం చేస్తున్నారన్నారు. దళారులు టన్నుకు 100 కేజీలు తగ్గిస్తున్నారని తెలిపారు. రైతులు కు విత్తనాలు కల్తీ మోసం చేస్తున్నారని, చెట్టు 12 రూపాయలతో కొనుగోలు చేసి, ఏడాది పొడవునా, సాగు చేసి, దుక్కులు, కూలీలు, ఎరువులు, పురుగు మందులు, డ్రిప్పు, అప్పులకు వడ్డీలు, కట్టుకోలేక, పెట్టిన పెట్టుబడి రాక, రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందనే ఆందోళన వ్యక్తం చేశారు. మద్దతు ధర వచ్చేవరకు, సరుకు నిల్వ చేసుకునేందుకు, కోడూరులో ప్రభుత్వం రైతులకు కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలన్నారు. రైతుల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్, ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య, బండ రాజశేఖర్, సహాయ కార్యదర్శి, నగిరిపాటి ఆనంద్,వ్యవసాయ కార్మిక సంఘ మండల నాయకులు బొజ్జ శివయ్య, బొప్పాయి రైతు సంఘ నాయకులు, పి.రమణయ్య, ఏదోటి, ఆదినారాయణ, డి పెద్ద వెంకటరామయ్య, ఎన్. కృష్ణారెడ్డి, ఎన్ మల్లికార్జున్ రెడ్డి, ఎన్. నరసింహారెడ్డి. షేక్ కాసిం, ప్రేమ్ కుమార్, నవీన్ కుమార్, శ్రీను, జాకీర్, ఖాదరవల్లి, లక్ష్మి,నారాయణ, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ ఇన్స్యూరెన్స్ చెక్కు అందజేత



**టీ మీడియా, సెప్టెంబర్ 26, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ హెల్త్ ఇన్స్యూరెన్స్ చేసుకున్న గెయిని రమేష్ ,కొడుకు సాయిరాం జ్వరంతో మంచిర్యాలలో ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకున్నారు. వీరికి ఆర్కేపీ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జనరల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్నారు. ప్రైవేట్ హాస్పటల్ లో అయిన బిల్ 27 వేల రూపాయలను జనరల్ బీమా తో పరిహారం చేయడం జరిగింది. ఎస్బిఐ ఆర్కెపి మేనేజర్ గోపాల్ జనరల్ భీమ 27 వేల చెక్కును గురువారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్యూరెన్స్ మేనేజర్ అరుణ్,ఎస్బిఐ రామకృష్ణపూర్ బ్యాంక్ సిబ్బంది ప్రశాంత్, రమాదేవి ,కార్తీక్, రాజేంద్రప్రసాద్,వెంకటేష్, తిరుపతి, చందు, లక్ష్మి పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమాన్నికి పునాది వేసిన ఐలమ్మ



**టీ మీడియా, సెప్టెంబర్ 26, వనపర్తి బ్యూరో** : భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ.తెలంగాణ ఉద్యమాన్నికి పునాది వేసిన చాకలి.ఐలమ్మ.గురువారం చాకలి.ఐలమ్మ జయంతి సందర్భంగా బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ నైజాం సైన్యాన్ని ఎదురించి విముక్తి కోసం ఉద్యమించిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి,గులాం ఖాదర్ ఖాన్,మహేశ్వర్ రెడ్డి,స్టార్.రహీమ్, జోహెబ్ హుస్సేన్, మ్రరికుంట.శ్రీను.సయ్యద్.జమీల్,చిట్యాల.రాము, రాజనగరం. కరుణాకర్, సిరిగిరి.మన్నెం,వజ్రాల.రమేష్,ఖాధర్భా,ఆటో అనిల్,మన్నెం,రాములు పాల్గొన్నారు.

## విద్యార్థుల జ్ఞాపకశక్తి పెంపొందించుకోవాలి

**-గణిత అవధాని అనంతప్ప**



**టీ మీడియా, సెప్టెంబర్ 26, వనపర్తి బ్యూరో** : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాపర్ల పాఠశాలలో గణితం సులభంగా నేర్చుకోవడం గురించి గణితం. అవధాని అనంతప్ప విద్యార్థులకు వివరించారు.మాయ కుడికాలు, గణిత పట్టికలు, జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడం గురించి విద్యార్థులను వివరించారు. గణితంలో వంద సంఖ్యలు వరకు పేర్లు వ్రాసి సంఖ్యలు అడిగిన పేర్లు చేపడం , పేర్లు అడిగిన సంఖ్యలు చెప్పె మెమరీ పవర్ ను పెంపొందించుకునే పద్ధతి నేర్పించారు. స్టూడెంట్స్ కు గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అనంతప్ప ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ , రైతు సంఘం నాయకుడు బాబు, స్వరాజ్యం బాబు రెడ్డి, అధ్యక్షులు గోకారి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మైనోద్దీన్, శ్రీధర్, బాలమ్మ కవిత శివాని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి



**టీ మీడియా, సెప్టెంబర్ 26, గోదావరిఖని ప్రతినిధి:** ఆర్ ఎఫ్ సి ఎల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఆర్ఎఫ్సి లో పనిచేస్తున్న స్థానికేతరులను వెంటనే తొలగించాలని, రామగుండం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఆర్ ఎఫ్ సి ఎల్ సి జి ఎం ఉదయ్ రాజన్ హంసన్ కు డిమాండ్ నోటీస్ గురువారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ బంగి అనిల్ కుమార్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ ఆర్ ఎఫ్ సి ఎల్ లో స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో స్థానిక యువకులు ఎదురు చూస్తుంటే, స్థానికేతురులకే యాజమాన్యం ఉద్యోగాలు కల్పించారని, వెంటనే స్థానికేతరులను తొలగించి, ఈ ప్రాంత యువకులకు 80 శాతం ఉద్యోగాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.

## సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలకం



**టీ మీడియా,సెప్టెంబర్ 26,గోదావరిఖని :** చైతన్యానికి,శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని,తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలకమని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం నగేష్ అన్నారు.గురువారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతిని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ సభ్యులు చండనగిరి ప్రమీల,చీమల ఆనంద్ చీదురు వసంతరావు,చందనగిరి కుమార్,జిమ్మిడి అశోక్, గన్న మహేష్,ఆత్రం హరీష్, ఆత్రం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## 15 వేల కేజీల కల్తీ నెయ్యి సీజ్



**టి మీడియా, సెప్టెంబర్ 26,రంగారెడ్డి:** జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై ఎస్ వో టి పోలీసులు దాడులు నిర్వహిచారు. ఏకంగా 15వేల కేజీల కల్తీ నెయ్యి అధికారులకు చిక్కింది. మైలర్ దేవ్ పల్లి కాటేదాన్ పారిశ్రామిక వాడలోని కల్తీ నెయ్యి కేంద్రంపై గురువారం రాజేంద్రనగర్ పోలీసులు రైడ్స్ చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో, నిబంధనలకు విరుద్ధంగా నెయ్యి తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.సంఘటన స్థలానికి చేరుకున్న మైలర్ దేవ్ పల్లి పోలీసులు పరికరాలను పరిశీలిస్తున్నారు. 15 వేల కేజీల కల్తీ నెయ్యి స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన మెటీరియల్ ను ఎస్ఓటీ పోలీసులు మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీసులు వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మా రేషన్ షాపులు మాకే

**-వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన**



**,టి మీడియా, సెప్టెంబర్ 26,సిరిసిల్ల :** తమ రేషన్ షాపులు తమకే కేటాయించాలని మాజీ రేషన్ డీలర్లు జిల్లా కేంద్రంలో గురువారం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గ వ్యాప్తంగా ఇటీవల ప్రభుత్వం భర్తీ చేసిన 58రేషన్ షాపులను తమకే కేటాయించాలని గతంలో రేషన్ డీలర్లుగా పనిచేసిన 30 మంది జిల్లా కేంద్రంలోని సాయి నగర్ వాటర్ ట్యాంక్ ఎక్కి పెట్రోల్ బాటిళ్లతో నిరసన తెలిపారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను బుజ్జగించే ప్రయత్నం చేయడంతో చాలాసేపటికి కిందికి దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కలెక్టర్ వెంటనే రావాలని, పోలీసులు పైకి రావడానికి ప్రయత్నిస్తే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని బాధితులు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా నియమించిన రేషన్ డీలర్ షాపుల భర్తీని వెంటనే రద్దు చేసి, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

## ఇసుక లారీ బోల్తా



**టి మీడియా, సెప్టెంబర్ 26,మంథని:** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని గంగపురి గ్రామ సమీపంలోని రైస్ మిల్లు దగ్గర కొద్దిసేపటి క్రితం ఇసుక లారీ బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది.అడవి సోమన పల్లి నుండి కరీంనగర్ కు ఇసుక లోడుతో వెళ్తున్న లారీ గంగపురి గ్రామ సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న తాడి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడింది,డ్రైవర్? మద్యం మత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.సమాచారం అందుకున్న స్థానికులు,తోటి లారీ డ్రైవర్లు... క్యాబిన్?లో చిక్కుకున్న లారీ డ్రైవర్ ను బయటకు తీశారు. అదృష్టవసత్తు లారీ డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అందరూ ఊపిరి ఊపిరి పీల్చుకు న్నారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ లో వద్ద రచ్చ



**టి మీడియా, సెప్టెంబర్ 26,దుబ్బాక :** లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం రచ్చ రచ్చగా మారింది. కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు హాజరయ్యారు.మంత్రి తో పాటు స్టేజి పైకి వెళ్లారు కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. దీంతో స్టేజీ పైకి ఓడిపోయిన వారు రావద్దని, ప్రోటోకాల్ పాటించాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు పట్టు బట్టారు.దీంతో కచ్చితంగా స్టేజీ పైనే శ్రీనివాస్ రెడ్డి ఉంటాడని కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. మూడు పార్టీల కార్యకర్తలు పోటా పోటీ నినాదాలు..తోపులాట జరిగింది. దీంతో కార్యకర్తలను నిలువరించేందుకు తంటాలు పడ్డారు పోలీసులు. స్టేజి నుంచి కిందికి దిగాడు చెరకు శ్రీనివాస్ రెడ్డి. ఇక రసాభాస మధ్య కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు మంత్రి కొండా సురేఖ.

## ప్రాయశ్చిత్త హెూమాలు



**టీ మీడియా, సెప్టెంబర్ 26, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో ఆలయ ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రాయశ్చిత్త హెూమాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు రవిశంకర అవధాని, ప్రధానార్చకులు అర్జున్ శర్మలు ముందుగా శివాష్టోత్తర, నారాయణ సూక్త, దేవి అపరాధ స్తోత్ర హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఉపప్రధానార్చకులు, అర్చకులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ గొప్ప స్ఫూర్తి ప్రదాత

**-ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి**

**టీ మీడియా, సెప్టెంబర్ 26, వనపర్తి బ్యూరో :** తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళుల్పించారు.ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ నిజాం సర్కారు కాలంలో చాకలి ఐలమ్మ కౌలుకు భూమి తీసుకొని పండించిన పంటకు అన్యాయంగా శిస్తు అని చెప్పి దోచుకు వెళుతుంటే మహిళ అయినప్పటికీని వెరవకుండా అన్యాయానికి ఎదురొడ్డి పోరాడిందని ఆమెతో పాటు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలతో కలిసి ఒక ఉద్యమమే నడిపిందని గుర్తు చేశారు. అందుకే ఆమెను వీర నారి ఐలమ్మ అని పిలుచుకుంటాము అన్నారు. ఆ కాలంలో లోనే ఎందరికో ఆదర్శమూర్తి అయి ఉద్యమాలు చేసిందన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని ఆ రోజుల్లో ఉద్యమకారులను ఒక్క తాటిపైకి తెచ్చి దేశముఖ్ లకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వీర నారి చాకలి ఐలమ్మ కు జయంతి ఉత్సవాలు, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బి.సి. సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి బి. సుబ్బారెడ్డి,రాచల యుగందర్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, దళిత నాయకులు, రజక సంఘ నాయకులుతెనేటి. ఆంజనేయులు, శ్రీనివాసులు,మహేష్ కుమార్, రవి, శ్రీనివాసులు,కొండన్న, తిరుమలేష్భీముడు, శ్యాంమ్ కుమార్,శ్రీను ఆర్మీ చంద్రమౌళి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నివాళులు అర్పించారు.

## ప్రభుత్వ ఆఫీస్‌లోనే ఉద్యోగి సూసైడ్



**టీ మీడియా, సెప్టెంబర్ 26,గద్వాల:** జిల్లాలో దారుణ ఘటన జరిగింది. జిల్లాలోని ప్రభుత్వ ఇరిగేరషన్ డివిజ్-1 కార్యాలయంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ అశోక్ తన కార్యాలయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



## ఐలమ్మ జయంతి వేడుకలు

**టీ మీడియా సెప్టెంబర్ 26:ఎండపల్లి** మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులుమాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాటంలోభూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసిన వీరానారీ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అని చాకలి ఐలమ్మ రజాకారులపై చేసినపోరాటంతెలంగాణ చరిత్రలోనేతలమానికంగానిలుస్తుందని ఐలమ్మ తెలంగాణకు స్ఫూర్తి దయాకమని అన్నారు.ఈకార్యక్రమంలోయూత్అధ్యక్షులు నగేష్,ఉపాధ్యక్షులుతిరుపతి,మల్లేష్,రాజేందర్,స్వామి,రవి,తునికి రవి తిరుపతి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.





